# దైలీ రిపోర్ట్
DAILY REPORT
శనివారం 03, ఆగస్టు 2024
తెలుగు దినపత్రిక




సమస్య ఏదైనా
దాని వెనుక ఎవరున్నా...
నిజాన్ని నిర్భయంగా చూపిస్తాం
మీకు తెలిసిన ప్రజల సమస్యలు
మాకు తెలియజేయండి.
ఇండిపెండెంట్ జర్నలిజానికి
వేదిక.. మీ డైలీ రిపోర్ట్
ఫోన్ నెంబర్
8501919707




# టీచర్లే బ్రాండ్ అంబాసిడర్‌లు

హైదరాబాద్: తెలంగాణ ఉద్యమంలో ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిదని, వారే తమకు బ్రాండ్ అంబాసిడర్‌లని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో టీచర్లతో ఆయన ముఖాముఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. టీచర్లు తేనేటీగల లాంటి వాళ్లు అని, ఎవరి జోలికి వెళ్లరని, ఇక వాళ్ల జోలికి వెళితే ఏం జరుగుతుందో అందరికీ తెలుసని కీలక వ్యాఖ్యలు చేశారు. ఉద్యమ సమయంలో తెలంగాణ వస్తే విద్యావిధానం బాగుపడుతుందని ఆశిస్తున్నట్టు ఆయన తెలిపారు.గత పదేళ్లలో ప్రొఫెసర్ కోదండరాం, హరగోపాల్, చుక్కా రామయ్య సహా అనేకమందికి సరైన గౌరవం దక్కలేదన్నారు. ఉపాధ్యాయుల సమస్యలు వినేందుకు తమ ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధమేనని ఆయన అన్నారు. అధికారంలోకి వచ్చిన కొన్ని నెలల్లోనే 24వేల మంది పదోన్నతులు కల్పించినట్లు ఆయన తెలిపారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి, చంద్రబాబు హయాంలో టీచర్లకు చాలా గౌరవం ఉండేదని ఆయన గుర్తుచేశారు. పదేళ్లలో బిఆర్ఎస్ విద్యా వ్యవస్థను నాశనం చేసిందని ఆయన మండిపడ్డారు. గుంటూరు, పుణెలో చదివానని ఒకాయన అసెంబ్లీలో చెప్పారని, కానీ, తాను ప్రభుత్వ పాఠశాలలో చదివానని చెప్పుకునేందుకు గర్వపడుతున్నానని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు.

- సిఎం రేవంత్‌రెడ్డి
- తెలంగాణ ఉద్యమంలో ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిది
- టీచర్లు బ్రాండ్ అంబాసిడర్‌లు
- టీచర్లు తేనేటీగల లాంటి వాళ్లు, ఎవరి జోలికి వెళ్లరువాళ్ల జోలికి వెళితే ఏం జరుగుతుందో తెలుసు
- గత పదేళ్లలో ప్రొఫెసర్ కోదండరాం, హరగోపాల్, చుక్కా రామయ్యలకు సరైన గౌరవం దక్కలేదు
- పదేళ్లలో బిఆర్ఎస్ విద్యా వ్యవస్థను నాశనం చేసింది
- ఎల్బీ స్టేడియంలో టీచర్లతో ముఖాముఖీలో సిఎం రేవంత్‌రెడ్డి
- 'సిట్ టు రైట్' హక్కు వారికి కల్పిస్తాం
- సెక్యూరిటీ గార్డులు, ఫోర్త్ క్లాస్ ఉద్యోగులు, పోలీస్ హెూంగార్డులు
- డ్యూటీ అవర్స్‌లో నిలబడే విధులు
- త్వరలోనే వారికి శుభవార్త వినిపిస్తాం ..



ప్రభుత్వ టీచర్లు చదువు చెబితేనే తాను ఈ స్థాయికి వచ్చానని ఆయన తెలిపారు. 30వేల ప్రభుత్వ పాఠశాలల్లో 26లక్షల మంది విద్యార్థుల తల్లిదండ్రులు వారి భవిష్యత్‌ను మీ చేతుల్లో పెట్టారని సిఎం రేవంత్ అన్నారు. ఈ బడ్జెట్ లో విద్యకు 10శాతం కేటాయించాలని భావించామని, కానీ, హామీల అమలు దృష్ట్యా 7.3శాతం అంటే రూ.21వేల కోట్లకు పైగా కేటాయించామన్నారు. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న 30వేల పాఠశాలల్లో 26లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారన్నారు. 10వేల ప్రైవేటు పాఠశాలల్లో 33 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారని, ప్రైవేటు పాఠశాలలల్లో మీకంటే గొప్ప టీచర్లున్నారా? మౌలిక సదుపాయాలు లేకపోవడమే ఇందుకు కారణం కావచ్చా, తెలంగాణలో ఉద్యోగుల పరిస్థితి ఉమ్మడి రాష్ట్రంలో కంటే దారుణంగా ఉందని, ఇది కఠోర నిజమని సిఎం రేవంత్ అన్నారు. ప్రభుత్వంపై ఉద్యోగులకు నమ్మకం కలిగించేందుకు ప్రతి నెల 1వ తేదీన జీతాలు అందించేలా చర్యలు తీసుకున్నామన్నారు. పదిహేనేళ్లుగా పెండింగ్‌లో ఉన్న టీచర్ల పదోన్నతుల అంశాన్ని పరిష్కరించామన్నారు. మీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పడానికే ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. టీచర్లంతా 90శాతం పైగా నిబద్ధతతో పనిచేయాలని, విద్యార్థులకు విద్యనందించాలని, గతేడాదికంటే ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో 2లక్షలకుపైగా విద్యార్థుల అడ్మిషన్లు తగ్గాయని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లడం ఆత్మగౌరవమని భావించేలా తీర్చిదిద్దాలని సిఎం రేవంత్ సూచించారు. ప్రభుత్వం వైపు నుంచి మీ సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకు తమకు ఎలాంటి భేషజాలు లేవన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరిచేందుకు

మిగతా 2లో

నేషనల్ టెస్టింగ్ ఏజన్సీ లోపాల వల్లనే

# లీకేజీ

- నీట్ యూజీ పరీక్ష లీకేజీపై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు
- పరీక్ష రద్దు అవసరం లేదని గతంలోనే తీర్పు ఇచ్చిన సుప్రీం కోర్టు
- తక్షణమే లోపాలను సరిదిద్దుకోవాలన్న ధర్మాసనం



న్యూఢిల్లీ: నీట్ యూజీ పరీక్షల లీకేజీపై సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం నేడు (శుక్రవారం) కీలక వ్యాఖ్యలు చేసింది. పేపర్ లీక్ కావడంతో పరీక్ష రద్దు చేయాల్సిన అవసరం లేదని గత నెలలోనే తీర్పు ఇచ్చిన సర్వోన్నత న్యాయస్థానం ..వాటి కారణాలు వెల్లడిస్తూ కీలక వ్యాఖ్యలు చేసింది. నేషనల్ టెస్టింగ్ ఏజన్సీ లోపాల వల్లనే లీకేజీ జరిగిందని కోర్టు అభిప్రాయపడింది. పేపర్ లీకేజీలో ఎలాంటి వ్యవస్థీకృత ఉల్లంఘనలు జరగలేదని, పరీక్ష పవిత్రతను దెబ్బతీసే స్థాయిలో జరగలేదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఝూరండ్ లోని హజారీబాగ్, బీహార్ పాట్నా కేంద్రాల్లో మాత్రమే పేపర్ లీకేజీ జరిగిందని, దీనిపై సీబీఐ దర్యాప్తు కూడా జరుగుతున్నందున పరీక్ష రద్దు చేయాలని అనుకోవడం లేదని తెలిపింది. నేషనల్ టెస్టింగ్ ఏజన్సీలో కొన్ని లోపాలు ఉన్నాయనీ, ఆ సమస్యలను వెంటనే పరిష్కరించుకోవాలని చెప్పింది. భవిష్యత్తులో ఇలాంటి తప్పులు పునరావృతం కాకుండా చూసుకోవాలని స్పష్టం చేసింది. ఇదే క్రమంలో పరీక్షల సంస్కరణల కోసం ఇస్రో మాజీ చీఫ్ కే రాధా కృష్ణన్ నేతృత్వంలో నియమించిన కమిటీకి ధర్మాసనం కీలక ఆదేశాలు ఇచ్చింది. ప్యానెల్ ను మరింత విస్తరించాలని సూచిస్తూ .. పరీక్ష విధానంలో లోపాలను చక్కదిద్దేందుకు అవసరమైన చర్యలపై సెప్టెంబర్ 30వ తేదీ లోగా నివేదిక అందజేయాలని స్పష్టం చేసింది. నివేదికను కమిటీ అందజేసిన

మిగతా 2లో

గన్‌పార్క్ వద్ద

# గందరగోళం..

- కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌తో యువతను మభ్య పెడుతుంది : కేటిఆర్
- గన్ పార్క్ వద్ద కేటీఆర్, హరీశ్ రావు సహా బీఆర్ఎస్ నేతల అరెస్ట్
- అసెంబ్లీ సాక్షిగా జాబ్ క్యాలెండర్ పేరిట నిరుద్యోగులను మోసం చేశారని విమర్శ
- గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నిరసన
- నిరసన తెలిపే హక్కు లేదా? ప్రజాపాలన అంటే ఇదేనా? అంటూ నిలదీత



హైదరాబాద్ : హైదరాబాద్‌లోని గన్‌పార్క్ వద్ద బీఆర్ఎస్ నేతలు నిరసన తెలిపారు. జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను అసెంబ్లీ సాక్షిగా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేయడాన్ని నిరసిస్తూ అసెంబ్లీ ఎదురుగా ఉన్న గన్ పార్క్ అమరవీరుల స్థూపం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలో అక్కడ కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.అయితే ఆందోళన విరమించాలని పోలీసులు కోరారు. అయినా కూడా వారు వినిపించుకోకపోవడంతో పోలీసులు పెద్దఎత్తున చేరుకుని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలను అరెస్ట్ చేసి తెలంగాణ భవన్‌కు తరలించారు.జాబ్ క్యాలెండర్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం యువతను మభ్యపెడుతోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి అశోక్ నగర్‌కు వస్తే యువత తన్ని తరిమేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులను రెచ్చగొట్టి అధికారంలోకి వచ్చిందని, తీరా అధికారంలోకి వచ్చాక వారిని మోసం చేసిందన్నారు. నాలుగు పేపర్ల మీద ఇష్టం వచ్చింది రాసుకొచ్చి జాబ్ క్యాలెండర్ అనడం దారుణమన్నారు. జాబ్ క్యాలెండర్ పై చర్చించాలని అడిగితే అసెంబ్లీలో

మిగతా 2లో

# నాపై దాడికి వ్యూహ రచన: రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ : పార్లమెంట్‌లో తన 'చక్రవ్యూహం' ప్రసంగం తరువాత తనపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) దాడికి వ్యూహరచన జరుగుతోందని లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ శుక్రవారం ఆరోపించారు. కేరళ వాయనాడ్‌లో కొండచరియల విలయం నేపథ్యంలో అక్కడి ఎంపిగా తన జవాబుదారతనం గురించి జనం అడగకుండా దారి మళ్లించేందుకు రాహుల్ కొత్త కథనం సృష్టిస్తున్నారని బిజెపి విమర్శించింది. 'టూ ఇన్ వన్‌కు నా చక్రవ్యూహం ప్రసంగం నచ్చినట్లు లేదు. నాపై దాడికి వ్యూహ రచన జరుగుతోందని ఇది ఆంతరంగికులు నాకు చెప్పారు' అని రాహుల్ గాంధీ శుక్రవారం తెల్లవారు జామున 'ఎక్స్' పోస్ట్‌లో పేర్కొన్నారు. 'ఇడి డైరెక్టర్‌ను రెండు చేతులతోను స్వాగతించేందుకు నిరీక్షిస్తున్నా' అని ఆయన తెలిపారు. మరొక పరిణామంలో రాజకీయ వేధింపు నిమిత్తం ఇడి, సిబిఐ, ఆదాయపు పన్ను (ఐటి) శాఖ వంటి సంస్థలను బిజెపి ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుండడం'పై వాయిదా తీర్మానానికి కాంగ్రెస్ ఎంపి మాణిక్కం ఠాగూర్ నోటీస్ అందజేశారు. 'రాజకీయ వేధింపు కోసం ఇడి, సిబిఐ, ఐటి వంటి సంస్థలను బిజెపి ప్రభుత్వం దుర్వినియోగం చేయడాన్ని ప్రతిపక్షం గర్హిస్తున్నది. తమ బలం 303 నుంచి 240కి తగ్గిపోయినప్పటికీ, టిడిపి, జెడియుతో పొత్తుపై ఆధారపడుతున్నప్పటికీ, ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులను బెదిరించడానికి, ప్రజాస్వామ్య సిద్ధాంతాలను

మిగతా 2లో

# కొత్త హైకోర్టు అక్కడొద్దు! కెటిఆర్

- మరో చోట ప్లేస్ చూడాలి
- వ్యవసాయ వర్సిటీలో నిర్మించొద్దన్న కేటీఆర్
- పరిశోధనలు జరగాల్సిన ప్రదేశాన్ని కోర్టు కోసం తీసుకోవద్దు
- ఆ వంద ఎకరాల భూమిని వెనక్కి ఇచ్చేద్దాం
- నూతన వంగడాలపై పరిశోధనలు చేపట్టాలి




హైదరాబాద్: రాష్ట్రానికి సంబంధించి హైకోర్టు భవనం ఆధునికంగా కడుతామన్న కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం.. కానీ రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ విశ్వ విద్యాలయంలో కాకుండా మరో చోట కట్టాలని కోరుతున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. శాసనసభలో

మిగతా 2లో

# మూఢ నమ్మకాలు, తాంత్రిక విద్యలపై కేంద్రాన్ని, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించలేం: సుప్రీంకోర్టు

- భారత్‌లో ఇప్పటికీ మూఢనమ్మకాలు
- మూఢ నమ్మకాలను కట్టడి చేసేలా ప్రభుత్వాలను ఆదేశించాలంటూ పిల్
- అది న్యాయ వ్యవస్థకు సంబంధించిన విషయం కాదన్న సుప్రీంకోర్టు
- ప్రజల్లో అక్షరాస్యత పెరిగితే ఇలాంటి సామాజిక రుగ్మతలు ఉండవని స్పష్టీకరణ




భారత్ అభివృద్ధి చెందుతున్న దేశమే అయినా... మూఢనమ్మకాలు, చేతబడులు, క్షుద్రపూజలు, తాంత్రిక శక్తులు ఇంకా ఉనికిని చాటుకుంటూనే ఉన్నాయి. దీనిపై సుప్రీంకోర్టు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. దేశంలో మూఢ నమ్మకాలను, తాంత్రిక విద్యలను కట్టడి చేసే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించాలంటూ ఓ ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలైంది. అయితే ఈ పిల్ పై విచారణ చేపట్టిన జస్టిస్ డీవై చంద్రచూడ్ ధర్మాసనం... ఈ విషయంలో తాము కేంద్రాన్ని, రాష్ట్ర ప్రభుత్వాలను ఎలా ఆదేశించగలమని ప్రశ్నించింది. "దేశంలో మూఢనమ్మకాలను పారదోలాలంటే ఏం చేయాలి? అనే ప్రశ్నకు నిజమైన సమాధానం... విద్య. ప్రజల్లో అక్షరాస్యత పెంపొందిస్తే ఇలాంటి సామాజిక రుగ్మతలన్నీ మాయమవుతాయి. ప్రజల్లో శాస్త్రీయ దృక్పథాన్ని నెలకొల్పాలి. ప్రజలు బాగా విద్యావంతులు అయినప్పుడు, ప్రజలు మరింత హేతువాదులుగా మారినప్పుడు ఇలాంటి

మిగతా 2లో

# జాబ్ క్యాలండర్ విడుదల..

- గ్రూప్-1 పరీక్షలు అక్టోబర్‌లో, గ్రూప్-2 డిసెంబర్‌లో, గ్రూప్-3 నవంబర్‌లో
- టాన్స్‌కోలో వివిధ ఇంజనీరింగ్ ఉద్యోగాల కోసం అక్టోబర్‌లో నోటిఫికేషన్,
- వచ్చే ఏడాది జనవరిలో నియామక పరీక్షలు
- వివిధ శాఖల్లో గెజిటెడ్ ఉద్యోగాల కోసం వచ్చే ఏడాది జనవరిలో నోటిఫికేషన్
- గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష వచ్చే ఏడాది జూలైలో
- సింగరేణిలో పలు ఉద్యోగాల కోసం వచ్చే ఏడాది జూలైలో నోటిఫికేషన్
- అసెంబ్లీ వేదికగా జాబ్ క్యాలండర్‌ను విడుదల చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క




# బీమా ప్రీమియంలపై జిఎస్‌టి ఉపసంహరించండి: మమత





ధరణితో రైతులు అష్టకష్టాలు .. మంత్రి పొంగులేటి

2లో

# టీచర్లే బ్రాండ్ అంబాసిడర్‌లు

స్వయం సహాయక మహిళా సంఘాలకు బాధ్యత అప్పగించామని సిఎం రేవంత్ తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో మహిళలకు బాధ్యత అప్పగించామని, ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ అందించాలని అధికారులను ఆదేశించామని ఆయన తెలిపారు. తెలంగాణ బలపడాలంటే మనందరం కార్యదీక్షతో పనిచేయాలన్నారు. క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టనున్నట్టు ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి మండల కేంద్రాల్లో మినీ స్టేడియంల ఏర్పాటుకు ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. నైపుణ్యం లేకపోవడం వల్లే నిరుద్యోగం పెరుగుతోందని, అందుకే ముచ్చెర్లలో 50 ఎకరాల్లో రూ.150 కోట్లతో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి శంకుస్థాపన చేసుకున్నామన్నారు. స్కిల్ యూనివర్సిటీలో యువకులకు నైపుణ్యంతో పాటు ఉద్యోగ, ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. క్రీడలను ప్రోత్సహించేందుకు స్పోర్ట్స్ పాలసీని తీసుకొస్తామని, మీరు నేర్పే విద్యనే రేపటి తెలంగాణ భవిష్యత్‌కు బాటలు వేస్తుందని, పేద విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడమే మీ లక్ష్యం కావాలని సిఎం రేవంత్ సూచించారు.

**రూ.1,100 కోట్లతో అన్ని స్కూళ్లకు మౌలిక సదుపాయాలు: మంత్రి పొన్నం**

రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ దశాబ్దకాలం తరువాత జీవితంలో పదోన్నతులు వస్తాయో రావో అన్న భయం నుంచి పదోన్నతులు పొందిన ఉపాధ్యాయ వర్గానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదటి నుంచి రాష్ట్రంలో విద్యా వ్యవస్థ బాగుపడాలని, అధ్యాపక వ్యవస్థ అసంతృప్తి నుంచి బయటకు తీసుకురావడానికి ఈ పదోన్నతుల నిర్ణయం తీసుకున్నారన్నారు. గతంలో పదోన్నతులు అంటే కోర్టులు అంటూ ఇబ్బందులు ఉండేవని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నియమ, నిబంధనల ప్రకారం పదోన్నతులు జరిగాయన్నారు. 25 వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు, 35 వేల మంది ఉపాధ్యాయులకు బదిలీలు ఒకేసారి చూసి ఇతర డిపార్ట్‌మెంట్‌లు చూసి ఆశ్చర్య పోతున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని వచ్చాం ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో రూ.1,100 కోట్లతో అన్ని స్కూళ్లకు మౌలిక సదుపాయాల కల్పించామన్నారు. ప్రతి స్కూల్ లో మౌలిక సదుపాయాలు, భవన నిర్మాణాలు 11,500 ఉపాధ్యాయ నియామకాలకు ఇప్పటికే పరీక్షలు నిర్వహించామన్నారు. సెక్యూరిటీ గార్డులు, ఫోర్త్ క్లాస్ ఉద్యోగులు, పోలీస్ హోంగార్డులకు సిట్ టు రైట్ కూర్చునే హక్కు కల్పించే దిశగా ప్రయత్నాలు చేస్తున్నామన్నారు సీఎం రేవంత్ రెడ్డి.. ఫోర్త్ క్లాస్ ఉద్యోగులు రోజుకు 10 నుంచి 12 గంటల నిలబడి విధులు నిర్వహిస్తున్నారని, ఈ విషయంలో వారికి ఉపశమనం కలిగేలా పని వేళలో వారికి కూర్చునే హక్కు కల్పించాలనే ప్రతిపాదనపై సభలో సీఎం స్పందిస్తూ, ప్రస్తుతం ఈ విధానం దక్షిణాది రాష్ట్రమైన తమిళనాడులో అమలు అవుతున్నందునా అక్కడ ఉన్న విధివిధానాలను పరిశీలించి సాధ్యాసాధ్యాలపై చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు.%కాగా, సీఎం స్పందనతో లక్షలాది మంది ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. పని వేళలో కనీసం కూర్చొవడానికి సైతం అనుమతి లేక కుటుంబ పోషణ కోసం గంటల తరబడి నిల్చోవాల్సిన పరిస్థితులు ఉన్నాయి. ప్రభుత్వం గనుక సానుకూల నిర్ణయం తీసుకుంటే ఇన్నాళ్లు పడుతున్న తమ బాధలకు విముక్తి కలుగుతుందనే సంతోషం ఈ తరగతి ఉద్యోగులలో వ్యక్తం అవుతున్నది. తెలంగాణకు పేరు తెచ్చిన క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. టీమ్ ఇండియా క్రికెటర్ మహమ్మద్ సిరాజ్, బాక్సర్ నిఖత్ జరీన్‌కు గ్రూప్-1 ఉద్యోగాలు ఇస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు శాసనసభలో ఆయన ప్రకటన చేశారు. అనంతరం క్రీడా రంగానికి సంబంధించిన పలు సవరణ బిల్లులను సభలో భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. వీటికి మద్దతు తెలపాలని ప్రతిపక్షాలను ఆయన కోరారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ, ముచ్చర్లలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన స్టేడియం నిర్మించడానికి బీసీసీఐ ని కోరినట్లు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. శుక్రవారం అసెంబ్లీలో స్పోర్ట్స్ బిల్లుపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ .. స్టేడియం నిర్మించే బాధ్యత బీసీసీఐదే అని చెప్పారు. ఇప్పటికే ప్రాథమిక చర్చలు ముగిశాయన్నారు. కావాల్సిన స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు. క్రీడాకారులను తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. క్రీడల్లో రాణించేవారికి ప్రోత్సాహకాలను ఇస్తామన్నారు. స్పోర్ట్స్ కోసం రూ.361 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. అలాగే ప్రతి మండలానికి ఒక మినీ స్టేడియం నిర్మిస్తామన్నారు. ఇంటర్ పాసైన భారత క్రికెటర్ సిరాజ్‌కు ఉద్యోగం ఇస్తున్నామని ప్రకటించారు. అలాగే బాక్సర్ నిఖేత్ జరీన్‌కు గ్రూపు-1 స్థాయి అధికారిగా నియమిస్తామని చెప్పారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో స్పోర్ట్స్ ప్రత్యేక పాలసీ బిల్లు తీసుకు వస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ ప్రత్యేక పాలసీలో సమగ్రంగా వివరాలు పొందుపరుస్తామన్నారు. దానం నాగేందర్‌కు హైదరాబాద్‌లో ప్రతి గల్లీ తెలుసునని... ఆయన 30 ఏళ్లుగా ప్రజాప్రతినిధిగా ఉన్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆయన ఈ నగరం నుంచి మంత్రిగా పని చేశారని... నగరంలో ప్రతి సందు తెలిసిన వ్యక్తి... ప్రతి సమస్య గురించి తెలిసిన వ్యక్తి అన్నారు. జాతీయస్థాయిలో ఈ నగరానికి ఏం కావాలో దానం నాగేందర్‌కు తెలుసు అన్నారు. అలాంటి వ్యక్తికి మాట్లాడే అవకాశం ఇస్తే తప్పేమిటన్నారు. ఆయన మాట్లాడుతుంటే బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన చేయడం ఏమిటన్నారు. ఆయన మాట్లాడుతుంటే పోడియం వద్దకు వెళ్లడమేమిటన్నారు. హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) వ్యవస్థకు సంబంధించి సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ... పాలకులు ఎవరున్నా అభివృద్ధిని ముందుకు తీసుకువెళ్లాలన్నారు. రాజకీయ విభేదాలు ఉన్నా అభివృద్ధి విషయంలో రాజీపడేది లేదన్నారు. 10 ఏళ్ళు పాలించిన వారు ఏడు లక్షల కోట్ల అప్పులు చేసి వెళ్లిపోతే తాము రూ.43 వేల కోట్ల వడ్డీ కట్టామన్నారు. అయినా 10 నెలలు కాకముందే తమపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.

ఎస్‌వోటీ, గ్రేహౌండ్స్ తరహాలో తమ హయాంలో హైడ్రాను తెస్తున్నామన్నారు. హైదరాబాద్‌లో అక్రమాల నివారణకు హైడ్రా తెస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్‌లో ఇంటి నెంబర్లు మార్చాల్సిన అవసరం ఉందన్నారు. కాళేశ్వరం కట్టి లక్ష కోట్లు మింగారని, ఇప్పుడు అది కూలిపోయిందన్నారు. రాష్ట్రాన్ని, ప్రభుత్వాన్ని బలహీనపరచాలని చూస్తున్నారని విమర్శించారు. ఇందులో భాగంగా హైదరాబాద్ నగరం బ్రాండ్‌ను దెబ్బతీయడానికి కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. నగరంలో హత్యలు జరుగుతున్నాయంటూ దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. హైదరాబాద్‌లోని హత్యలపై తాను లెక్కలు తీయించానని... గత డిసెంబర్ నుంచి జులై వరకు 46 హత్యలు జరిగాయన్నారు. కానీ అంతకంటే ముందు ఆరు నెలల కాలంలోనే 48 హత్యలు జరిగాయన్నారు. ఓఆర్ఆర్‌ను తాకట్టు పెట్టిన వారు సభ నుంచి పారిపోయారని విమర్శించారు. గతంలో రాత్రి 11 గంటల వరకు విచ్చలవిడిగా గంజాయి దొరికేదని, ఇప్పుడు నగరంలో దానిని అమ్మే దమ్ము ఎవరికైనా ఉందా? అని ప్రశ్నించారు.

పబ్బులు, ఫామ్ హౌస్, డ్రగ్ రాకెట్లలో ఎవరికి సంబంధం ఉందో చర్చించే దమ్ముందా? అన్నారు. బీఆర్ఎస్ సభ్యులు సభలో ఉన్నప్పుడు డ్రగ్ రాకెట్ పై చర్చకు సిద్ధమన్నారు. తమకు అందరి జాతకాలూ తెలుసునన్నారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్నందున కొన్ని అంశాలపై చర్చించడం లేదన్నారు. మంచి ఎక్కడున్నా తాము స్వీకరిస్తామన్నారు. ప్రపంచంతో పోటీ పడేలా హైదరాబాద్ నగరం కోసం సంస్కరణలు చేపడతామన్నారు.

హైదరాబాద్ నగర అభివృద్ధిపై చంద్రబాబు చేసిన ఆలోచనలను వైఎస్ కొనసాగించారని వెల్లడించారు. వైఎస్ ఓఆర్ఆర్‌ను నిర్మిస్తే దానిని కొంతమంది తాకట్టు పెట్టారని ఆరోపించారు. హైదరాబాద్‌ను ప్రణాళికకు విరుద్ధంగా అభివృద్ధి చేశారని గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. వర్షం వచ్చినా హైదరాబాద్ రోడ్లపై చుక్కనీరు నిలువకుండా ప్రణాళికలు చేస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్‌లో భూగర్భ నీటి నిల్వలకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.



## గన్‌పార్క్ వద్ద గందరగోళం..

కనీసం రెండు నిమిషాల సమయం ఇవ్వలేదన్నారు. యువతను మభ్యపెట్టి ఎక్కువరోజులు ప్రభుత్వాన్ని నడపలేరని హెచ్చరించారు. కాంగ్రెస్ ఇచ్చిన జాబ్ క్యాలెండర్ అంతా బోగస్ అని.. తాము యువత తరపున పోరాడుతుంటే తిడుతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.

అనర్హత వేటు ఎదుర్కొంటున్న వ్యక్తికి మైక్ ఇచ్చి తిట్టించారని మండిపడ్డారు.ఢగన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు సహా పలువురిని అరెస్ట్ చేశారు.

జాబ్ క్యాలెండర్ పేరిట అసెంబ్లీ సాక్షిగా నిరుద్యోగులను మోసం చేస్తున్నారని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు శుక్రవారం సాయంత్రం గన్ పార్క్ వద్ద ఆందోళనకు దిగారు. ఈ సమయంలో పోలీసులు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేల మధ్య వాగ్వాదం జరిగింది. ఆ తర్వాత ఎమ్మెల్యేలను అరెస్ట్ చేసి బస్సుల్లో తరలించారు. అమరవీరుల స్తూపం వద్ద నిరసన తెలిపే హక్కు లేదా? ఇదేనా ప్రజాపాలన? అని ఎమ్మెల్యేలు ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి... రెండు ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని విమర్శించారు. రాహుల్ గాంధీ తెలంగాణకు వచ్చి ఇక్కడి యువతకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల ఉద్యోగాలు ఇచ్చే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంటాడుతామన్నారు. నిరుద్యోగులకు న్యాయం జరిగేదాకా వారికి అండగా నిలుస్తామన్నారు.

## నాపై దాడికి వ్యూహ రచన: రాహుల్ గాంధీ

కించపరచడానికి, తమకు వత్తాసు పలికేలా ఒత్తిడి చేయడానికి ఆ సంస్థలను నియోగిస్తూనే ఉన్నది. ప్రభుత్వ అధికారాన్ని ఈ విధంగా దుర్వినియోగం చేయడం సమ్మతనీయం కాదు. మన వ్యవస్థల సమగ్రతకు ముప్పు కలిగిస్తోంది' అని ఆ నోటీస్ వివరించింది. రాహుల్ గాంధీ ఆరోపణకు బిజెపి నేత, మాజీ కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ స్పందిస్తూ, తన జవాబుదారీతనం గురించి జనం ప్రశ్నలు అడుగుతున్నారని కాంగ్రెస్ మాజీ అధ్యక్షునికి చెప్పి ఉండవచ్చునని, అందుకే ఆయన కొత్త కథనం సృష్టిస్తున్నారని విమర్శించారు.

అయితే, పలువురు కాంగ్రెస్, ప్రతిపక్ష నాయకులు రాహుల్‌కు వత్తాసుగా నిలిచారు. దర్యాప్తు సంస్థలను ప్రభుత్వం 'దుర్వినియోగం చేస్తున్నది' అని వారు ఆరోపించారు.

## కొత్త హైకోర్టు అక్కడొద్దు! కెటిఆర్

సివిల్ కోర్టుల సవరణ బిల్లును శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శుక్రవారం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ వ్యవసాయ భూముల్లో హైకోర్టు భవనం నిర్మించొద్దని.. ఆ యూనివర్సిటీ విద్యార్థులు నెల రోజుల పాటు ఆందోళన చేసినట్టు చెప్పారు. వ్యవసాయ విద్యాలయంలో పరిశోధనలతో ఫీల్డ్ ఎక్సపరిమెంట్ పరిశోధనలు జరగాలి. ఆ పరిశోధనలకు భూమి అవసరం. రాష్ట్ర రైతంగానికి ఉపయోగపడే విధంగా కొత్త వంగడాలు తీసుకురావాలి. కాబట్టి వ్యవసాయ పరిశోధనలు జరగాల్సిన యూనివర్సిటి భూములను తీసుకోవద్దని కోరుతున్నామని కేటీఆర్ అన్నారు. అగ్రికల్చర్ వర్సిటీకి చెందిన 100 ఎకరాలు తీసుకుంటామన్న ఆలోచన విరమించుకోవాలి. అక్కడ ప్రొఫెసర్లు, విద్యార్థులు ఆందోళన చేస్తున్నారు. మరో ప్రాంతంలో హైకోర్టు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు. కేంద్ర చట్టాల విషయంలో కర్నాటక, పశ్చిమ బెంగాల్, తమిళనాడు సీఎంలు ముగ్గురు కూడా తమ తమ రాష్ట్రాల్లో సవరణలు తీసుకోస్తామన్నారు. ఈ చట్టాల ప్రకారం ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా నిరాహార దీక్ష చేయడం కూడా నేరం. గతంలో మీ పార్టీ వారు చాలా సార్లు చేశారు. కాబట్టి ఇబ్బందులు జరుగుతాయి. ప్రజాస్వామ్యంలో ప్రజల తరపున ప్రతిపక్షాలు నిరసనలు చేయడం పరిపాటి. కాబట్టి మీరు సవరణలు తీసుకోస్తారో లేదో చెప్పాలని కేటీఆర్ ప్రశ్నించారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పౌర హక్కుల సంఘం వారు సభ పెట్టుకుంటామంటే పోలీసులు అనుమతి ఇవ్వడం లేదు. ఏ చట్టం ఉపయోగించి నిరాకరించరో తెలియడం లేదు. అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలి. సోషల్ మీడియాలో పోస్టులు పెడితే డిలీట్ చేయమని ఒత్తిళ్లు వస్తున్నాయి. అనధికారిక ఒత్తిడి, బలప్రయోగం చేయడం సరికాదు. దీన్ని కూడా ప్రభుత్వం ఆలోచించాలి. చట్టాలను దుర్వినియోగం చేసే పరిస్థితి రాకూడదని కేటీఆర్ అన్నారు. కాగా, సివిల్ కోర్టుల సవరణ బిల్లుకు తెలంగాణ శాసనసభ ఆమోదం తెలిపింది. సభ ప్రారంభం కాగానే మంత్రి శ్రీధర్‌బాబు బిల్లును ప్రవేశపెట్టారు. అనంతరం పలువురు సభ్యులు మాట్లాడారు. ఆ తర్వాత బిల్లు సభ ఆమోదం పొందినట్లు స్పీకర్ ప్రసాద్‌కుమార్ ప్రకటించారు.

**సివిల్ కోర్టుల సవరణ బిల్లును స్వాగతిస్తున్నాం: కూనంనేని**

సివిల్ కోర్టుల సవరణ బిల్లుకు ఆమోదం తెలియజేస్తున్నట్లు సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. దేశవ్యాప్తంగా న్యాయ వ్యవస్థ కొట్టుమిట్టాడుతోందని.. ఏళ్ల తరబడి కేసులు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి అన్ని అంశాలను పరిష్కరించాలని కోరారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికులు ధర్నా చేసేందుకు అనుమతి అడిగితే పోలీసులు నిరాకరిస్తున్నారని చెప్పారు. పోలీస్ శాఖ అత్యుత్సాహం ప్రదర్శిస్తోందని వ్యాఖ్యానించారు. ఉపా వంటి చట్టాలను కేంద్రం యథేచ్ఛగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపా వంటి చట్టాలను అమలు చేయకుండా నిలువరించాలన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన కొత్త న్యాయ చట్టాలు ఇబ్బందికరంగా ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టాలను సవరించే అంశంపై పరిశీలించాలని కూనంనేని సాంబశివరావు కోరారు.

**ఉచితంపై రాజకీయాలొద్దు..**

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై బీఆర్ఎస్ కావాలనే చిల్లర రాజకీయాలు చేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ అసెంబ్లీలో మండిపడ్డారు. సోషల్ మీడియాలో కావాలనే ట్రోలింగ్ చేస్తున్నారని విమర్శించారు. మంత్రి సీతక్కపై కావాలనే అభ్యంతకర వీడియోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారని పొన్నం చెప్పారు. కావాలనే సభలో రచ్చ చేస్తే ఎట్లా అని బీఆర్ఎస్ ఎమ్మెల్యేల వైఖరిపై నిలదీశారు. మహిళలను అందరూ గౌరవించాల్సిందేనని మంత్రి పొన్నం ప్రభాకర్ హితవు పలికారు.

గన్ పార్క్ వద్ద కేటీఆర్, హరీశ్ రావు సహా బీఆర్ఎస్ నేతల అరెస్ట్

గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు సహా పలువురిని అరెస్ట్ చేశారు. జాబ్ క్యాలెండర్ పేరిట అసెంబ్లీ సాక్షిగా నిరుద్యోగులను మోసం చేస్తున్నారని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు శుక్రవారం సాయంత్రం గన్ పార్క్ వద్ద ఆందోళనకు దిగారు.

ఈ సమయంలో పోలీసులు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేల మధ్య వాగ్వాదం జరిగింది. ఆ తర్వాత ఎమ్మెల్యేలను అరెస్ట్ చేసి బస్సుల్లో తరలించారు. అమరవీరుల స్తూపం వద్ద నిరసన తెలిపే హక్కు లేదా? ఇదేనా ప్రజాపాలన? అని ఎమ్మెల్యేలు ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి... రెండు ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని విమర్శించారు. రాహుల్ గాంధీ తెలంగాణకు వచ్చి ఇక్కడి యువతకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల ఉద్యోగాలు ఇచ్చే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంటాడుతామన్నారు. నిరుద్యోగులకు న్యాయం జరిగేదాకా వారికి అండగా నిలుస్తామన్నారు.

## మూఢ నమ్మకాలు, తాంత్రిక విద్యలపై కేంద్రాన్ని, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించలేం: సుప్రీంకోర్టు

దురాచారాలన్నీ తొలగిపోతాయన్నది ఒక ఆలోచన. అయితే ఇవన్నీ కోర్టులు ఆదేశిస్తే జరిగేవి కావు.

మూఢనమ్మకాలను నిర్మూలించండి అని న్యాయ వ్యవస్థ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఎలా ఆదేశించగలదు? కోర్టులను ఆశ్రయించినంత మాత్రాన సంస్కర్తలు కాలేరు. సామాజిక సంస్కర్తలు ఎప్పుడూ కోర్టులను ఆశ్రయించరు. వారు ప్రజల్లోనే ఉంటూ మార్పు కోసం కృషి చేస్తుంటారు. ఓ న్యాయ వ్యవస్థగా మాకు కొన్ని పరిమితులు ఉంటాయి. చట్టం పరిధిలోనే మేం నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది.

మూఢ నమ్మకాల నిర్మూలన అనేది చాలా మంచి ఆలోచనే అయినప్పటికీ మేం నిర్ణయం తీసుకోలేం" అని చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ ధర్మాసనం స్పష్టం చేసింది.

## బీమా ప్రీమియంలపై జిఎస్‌టి ఉపసంహరించండి: మమత

న్యూఢిల్లీ: జీవిత బీమా, ఆరోగ్య బీమా ప్రీమియంలపై జిఎస్‌టిని వెంటనే ఉపసంహరించాలని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ శుక్రవారం డిమాండు చేశారు. తమ డిమాండును కేంద్ర ప్రభుత్వం నెరవేర్చకపోతే ఆందోళన చేపడతామని ఆమె హెచ్చరించారు. ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని జీవిత బీమా, ఆరోగ్య బీమా ప్రీమియంలపై విధించిన జిఎస్‌టిని కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఆమె ఎక్స్ వేదికగా డిమాండు చేశారు. ప్రజల మౌలిక అత్యవసారాలను పరిరక్షించడానికి ఉద్దేశించిన ఈ బీమాలపై తీవ్ర ప్రభావం చూపే ఈ జిఎస్‌టి మంచిది కాదని టిఎంసి అధినేత్రి పేర్కొన్నారు. ఈ ప్రజా వ్యతిరేక జిఎస్‌టిని కేంద్ర ప్రభుత్వం వాపసు తీసుకోకపోతే తాము రోడ్లను ఎక్కవలసి వస్తుందని ఆమె హెచ్చరించారు. గతంలో రాజకీయ పరిశీలకులను సైతం ఆశ్చర్యపరిచే విధంగా కేంద్ర రోడ్డు రవాణా, హైవే శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు లేఖ రాస్తూ జీవిత, ఆరోగ్య బీమా ప్రీమియంలపై విధించిన 18 శాతం జిఎస్‌టిని ఉపసంహరించాలని కోరారు. సీతారామన్‌కు గడ్కరీ రాసిన లేఖ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## నేషనల్ టెస్టింగ్ ఏజన్సీ లోపాల వల్లనే లీకేజీ

అనంతరం వాటిలో అమలు చేసే అంశాలపై కేంద్ర ప్రభుత్వం, విద్యాశాఖ రెండు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని ధర్మాసనం ఆదేశించింది. వైద్య విద్యలో ప్రవేశం కొరకు నీట్ యూజీ పరీక్షను మే 5న నిర్వహించిన సంగతి తెలిసిందే.

దేశంలోని 571 నగరాల్లో 4750 సెంటర్లలో పరీక్షలు జరగ్గా, 23 లక్షలకుపైగా విద్యార్థులు హాజరయ్యారు. పేపర్ లీక్ ఘటనతో పరీక్ష రద్దు చేయాలని దాఖలైన పిటిషన్ పై విచారణ జరిపిన సుప్రీం ధర్మాసనం ఈరోజు తుది తీర్పు వెల్లడించింది. పరీక్షా విధానంలోని లోపాలను నిపుణుల కమిటీ తప్పక సరిదిద్దాలని సుప్రీంకోర్టు పేర్కొంది. నీట్-యుజి 2024 పరీక్షకు సంబంధించి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ లేదా ఎన్ టిఏ చేసిన అవకతవకలను తప్పక నివారించాలని ఆగస్టు 2( శుక్రవారం) సుప్రీంకోర్టు పేర్కొంది.

జాతీయ పరీక్షలో ఇటువంటి "ఫ్లిప్-ఫ్లాప్‌లు" విద్యార్థుల ప్రయోజనాలకు ఉపయోగపడవని పేర్కొంది. పేపర్ ఆరోపణలు మరియు పరీక్షలో ఇతర అవకతవకలపై తీవ్ర వివాదం ఉన్నప్పటికీ, 2024 నీట్-యుజి మెడికల్ ప్రవేశ పరీక్షను రద్దు చేయకపోవడానికి కారణాలతో కూడిన తీర్పును సుప్రీం కోర్టు ప్రకటిస్తోంది. భారత ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ముగ్గురు న్యాయమూర్తుల ధర్మాసనం, పరీక్షా విధానంలోని లోపాలను నిపుణుల కమిటీ తప్పక సరిదిద్దాలని పేర్కొంది.

## జాబ్ క్యాలండర్ విడుదల..

**హైదరాబాద్:** జాబ్ క్యాలండర్ గురించి ముందే ప్రకటించామని, అందులో భాగంగానే దానిని అమలు చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. అసెంబ్లీలో శుక్రవారం సాయంత్రం ఉప ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రశ్నాపత్రాల లీక్, పరీక్షలు వాయిదా పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేశామని, నిరుద్యోగ యువతీ, యువకుల ఆశలు నెరవేర్చేందుకు ఈ జాబ్ క్యాలండర్ అని ఆయన పేర్కొన్నారు. ఆ విధంగానే సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో జాబ్ క్యాలండర్‌ను విడుదల చేస్తున్నామని ఆయన తెలిపారు.

గత ప్రభుత్వంలో ఉద్యోగ నియామకాల ప్రకటనలు, రద్దు కావడం, వాయిదా వేయడం, ప్రశ్నాపత్రాల లీక్, పరీక్షల తేదీలు ఓవర్ లాప్‌తో ఇబ్బందులు పడ్డారన్నారు. గత ప్రభుత్వ పాలనలో గ్రూప్ 1 పరీక్ష రెండుసార్లు రద్దు అయ్యిందన్నారు. 2023 సంవత్సరం మార్చి 17వ తేదీన పేపర్ లీక్, 2024 ఫిబ్రవరి 19వ తేదీన అభ్యర్థుల బయోమెట్రిక్ తీసుకోకపోవడంతో హైకోర్టు తీర్పు మూలంగా రద్దు అయ్యిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగ నియామక నోటిఫికేషన్‌లలో జాప్యం, తరచూ వాయిదాలు ఇబ్బందికరంగా మారాయని ఆయన ఆరోపించారు. గత ప్రభుత్వ పాలనలో నియామక ప్రక్రియ గందరగోళంగా మారిందన్నారు. వారి హయాంలో గతంలో రెండుసార్లు గ్రూప్-1 పరీక్ష రద్దయ్యిందని ఆయన గుర్తు చేశారు. తాము అధికారంలోకి రాగానే పరిస్థితి చక్కదిద్దే ప్రయత్నాలు చేపట్టామని ఆయన పేర్కొన్నారు.

**గ్రూప్ 1 నోటిఫికేషన్‌లో అదనంగా 60 పోస్టులు**

రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిలు యూపిఎస్సీ కమిషన్ చైర్మన్‌ను సంప్రదించారని, యూపీఎస్సీ, కేరళ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను సీనియర్ ఐఏఎస్ అధికారులతో కమిటీ ఏర్పాటు చేసి అధ్యయనం చేయించామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. గ్రూప్ 1 నోటిఫికేషన్‌లో అదనంగా 60 పోస్టులు జోడించి 563 ఖాళీల కోసం కొత్తగా నోటిఫికేషన్ జారీ చేశామని ఆయన తెలిపారు. ఫలితాలు ప్రకటించామని, ఈ ఏడాది అక్టోబర్ 21వ తేదీ నుంచి 27వ తేదీ వరకు మెయిన్ పరీక్షలకు షెడ్యూల్ విడుదల చేశామని ఆయన పేర్కొన్నారు. అధికారంలోకి రాగానే 32,410 మంది నిరుద్యోగ యువతకు నియామక ఉత్తర్వులు జారీ చేశామని, అదనంగా 13,505 ఉద్యోగాల నియామకం చివరి దశకు చేరుకుందన్నారు. 11,022 ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశామని, గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 పరీక్షల మధ్య తగిన సమయం లేకపోవడంతో నిరుద్యోగుల కోరిక మేరకు ఆగస్టు 7, 8 తేదీల్లో జరగాల్సిన గ్రూప్ 2 పరీక్షలు నిరుద్యోగుల కోరిక మేరకు డిసెంబర్‌కు వాయిదా వేశామని ఆయన తెలిపారు. కేబినెట్ సమావేశంలో జాబ్ క్యాలండర్ గురించి చర్చించి ఆమోదించామని, 2024, 25 సంవత్సరానికి సంబంధించి జాబ్ క్యాలండర్‌ను సభ్యులకు అందచేశామని ఆయన పేర్కొన్నారు.

ఉద్యోగం పేరు/శాఖ నోటిఫికేషన్ తేదీ పరీక్షలు నిర్వహించే తేదీ గ్రూప్-1 పరీక్షలు ఫిబ్రవరి 2024 అక్టోబర్ 21 నుంచి 27ల మధ్య గ్రూప్-3 డిసెంబర్ 2022 నవంబర్ 17 నుంచి 18ల మధ్య గ్రూప్-2 డిసెంబర్ 2022 డిసెంబర్ 2024లో వైద్య,ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ సెప్టెంబర్ 2024 నవంబర్ 2024లో ఆధ్వర్యంలో ల్యాబ్ టెక్నీషియన్, నర్సింగ్ ఆఫీసర్ ట్రాన్స్‌కోలో వివిధ ఇంజనీరింగ్ అక్టోబర్ 2024లో జనవరి 2025లో ఉద్యోగాల కోసం టెట్ నోటిఫికేషన్ నవంబర్ 2024లో

జనవరి 2025లో వివిధ శాఖల్లో గెజిటెడ్ జనవరి 2025లో ఏప్రిల్ 2025లో ఉద్యోగాల కోసం డిఎస్సీ నోటిఫికేషన్ ఫిబ్రవరి 2025లో ఏప్రిల్ 2025లో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఉద్యోగాలకు ఫిబ్రవరి 2025లో మే 2025లో గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష ఫిబ్రవరి 2025లో జూలై 2025లోఎస్ఐ, పోలీస్ కానిస్టేబుల్ ఏప్రిల్ 2025లో

ఆగష్టు 2025లో ఉద్యోగాలు డిగ్రీ కళాశాలల్లో అధ్యాపకులు, జూన్ 2025లో సెప్టెంబర్ 2025లో ఫిజికల్ డైరెక్టర్లు, లైబ్రేరియన్ పోస్టులకుమరోసారి గ్రూపు 2 నోటిఫికేషన్ మే 2025లో అక్టోబర్ 2025లోగ్రూప్-3 నోటిఫికేషన్ జూలై 2025లో నవంబర్ 2025లోసింగరేణిలో పలు ఉద్యోగాల కోసం జూలై 2025లో నవంబర్ 2025.

## ధరణితో రైతులు అష్టకష్టాలు.. మంత్రి పొంగులేటి

**- గుంట భూమిని కూడా అమ్ముకోలేని దుస్థితి**

**- అందుకే మార్పులు చేస్తున్నాం..**

**- భూమాతగా పేరుకూడా మారుస్తున్నాం**

**- అసెంబ్లీలో మంత్రి పొంగులేటి..**

**హైదరాబాద్:** గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ తో రైతులు అష్టకష్టాలు పడుతున్నారని, గుంట భూమి కూడా అమ్ముకోలేని పరిస్థితి ఏర్పడిందని మంత్రి పొంగులే శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అసెంబ్లీలో పొంగులేటి నేడు ధరణి పై మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తర్వాత న్యాయం జరుగుతుంది అని విశ్వాసంలో ఉన్నారు ప్రజలు అన్నారు. ధరణి నీ ఐఎల్ ఎఫ్ కంపనీకి కోసిఆర్ అప్పగించారని మండిపడ్డారు. ఆ కంపనీ కొన్ని కారణాలతో.. సింగపూర్ కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

సింగపూర్ కంపనీ కి తెలంగాణ భూములు తాకట్టు పెట్టారు కేసీఆర్ అని మండిపడ్డారు. డిఫాల్ట్ కంపనీ కి ధరణి పోర్టల్ అప్పగించారని అన్నారు. బీఆర్ఎస్ చేసిన నిర్వాకంతో రైతుల పాలిట శాపంగా మారిందన్నారు. ఇద్దరు వ్యక్తులు కూర్చొని చేసిన చట్టం ధరణి అన్నారు. ఆల్ ఇన్ వన్ గా చెప్పుకున్న పెద్దాయన చేసిన నిర్వాకం ఇది అని తెలిపారు. ..

2014 లో ధరణి తెచ్చారు కేసీఆర్ అన్నారు. కొండ నాలుక కి మందు వేస్తే%ఔ%ఉన్న నాలిక పోయినట్టు ఉంది ధరణి అని అన్నారు.

ధరణి పేరుతో దగా చేశారు అన్నది నిజం అని అన్నారు. పదేళ్ల తెలంగాణ రాష్ట్రం.. ధృతరాష్ట్ర కౌగిలో ఇరుక్కుందని సంచలన వ్యాఖ్యలు చేశారు. మంచి ఎవరు చేసినా ప్రజలు గుర్తుపెట్టుకుంటారని అంటూ ఇందిరమ్మ ని ఇప్పటికి గుర్తు పెట్టుకుంటున్నారని అన్నారు. 1973లో కాంగ్రెస్ ప్రభుత్వం సీలింగ్ చట్టం తీసుకొచ్చి పేదలకు భూములు పంపిణీ చేసిందన్నారు. వైఎస్ హయాంలో బీడు భూములకు పట్టాలు ఇచ్చారన్నారు .

భూ సంస్కరణలతో విప్లవాత్మక మార్పులు తెస్తామని అనేక మంది చెప్పారని.. ఇవాళ ఎక్కడ చూసినా భూ సమస్యలే కనిపిస్తున్నాయని గుర్తు చేశారు. ప్రధానమంత్రి ఇందిరాగాంధీ భూసంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు పొంగులేటి. . పీవీ ప్రధానిగా ఉన్నప్పుడు కూడా భూసంస్కరణలు చేపట్టారన్నారు.

ప్రపంచ చరిత్రలో నిలిచిన భూదాన ఉద్యమం ఇక్కడే పుట్టిందన్నారు. 1973లో కాంగ్రెస్ ప్రభుత్వం సీలింగ్ చట్టం తెచ్చి పేదలకు భూములను పంచిందని గుర్తు చేశారు.

# అంత్యక్రియలకు వి.వి.ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం



**సంగారెడ్డి ఆగష్టు 2(డైలీ రిపోర్ట్) :** బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని బీరప్పబస్తి'లో నివసించే కర్ణాటక వాసి రాజ్యమ్మ అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందింది. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న యువజన కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబానికి అండగా నిలుస్తూ వి.వి.ఆర్ ఫౌండేషన్ తరపున అంత్యక్రియల నిమిత్తం అయిదు వేల(5,000/-rs) రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కష్టకాలంలో అండగా నిలిచిన వివిఆర్ ఫౌండేషన్ సభ్యులకు బాధితులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు భాస్కర్, స్థానికులు రాజు, సురేష్, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కేరళలో జలప్రళయం.. 8 జిల్లాలకు రెడ్ అలెర్ట్.!

**కేరళ:** కేరళ లోని వయనాడులో కొండచరియలు విరిగిపడిన ఘటనలో మృతుల సంఖ్య 90కి పైగా చేరింది. సహాయక చర్యలను వేగవంతం చేశారు అధికారులు స్థానిక మసీదులో తాత్కాలిక ఆస్పత్రిని ఏర్పాటు చేశారు. కేరళ సీఎం పినరయి విజయన్.. సహాయక చర్యలను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటిదాకా 250 మందిని సహాయక బృందాలు రక్షించాయి. ఈ పరిస్థితుల్లో కేరళకు రెండు ఆర్మీ కాలమ్స్‌ని కేంద్రం పంపించింది. %కేరళ లోని వయనాడులో కొండచరియలు విరిగిపడిన ఘటనలో మృతుల సంఖ్య 90కి పైగా చేరింది. సహాయక చర్యలను వేగవంతం చేశారు అధికారులు స్థానిక మసీదులో తాత్కాలిక ఆస్పత్రిని ఏర్పాటు చేశారు. కేరళ సీఎం పినరయి విజయన్.. సహాయక చర్యలను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటిదాకా 250 మందిని సహాయక బృందాలు రక్షించాయి. ఈ పరిస్థితుల్లో కేరళకు రెండు ఆర్మీ కాలమ్స్‌ని కేంద్రం పంపించింది. అదేవిధంగా కేంద్రమంత్రి జార్జి కురియన్‌ని కేరళకు పంపించారు ప్రధాని మోదీ. మృతుల కుటుంబాలకు రెండు లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. మరోవైపు మిగ్ 17, ధృవ్ హెలికాప్టర్లను ఎయిర్‌ఫోర్స్ రంగంలోకి దించింది. ఎన్డీఆర్ఎఫ్‌తో పాటు ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయి. శిథిలాల నుంచి మృతదేహాలను వెలికితీయడం పెద్దసవాల్‌గా మారింది. వయనాడుతో పాటు కేరళ లోని కోలికోడ్ , త్రిసూర్ , పాలక్కాడ్‌లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. పలుచోట్ల వంతెనలు కుప్పకూలాయి..ఇళ్లు ధ్వంసమయ్యాయి. చర్చిలతో పాటు ప్రార్థనా స్థలాల్లోకి కూడా వరదనీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భారీ వర్షాల కారణంగా రెండు రోజుల పాటు ప్రభుత్వ కార్యక్రమాలను రద్దు చేశారు. 8 జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసింది. కాసరగోడ్, కన్నూర్, కోజికోడ్, వయనాడ్, మలపురం, పాలక్కాడ్, త్రిస్సూర్, ఇడుక్కి జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. అతి భారీ వర్షాలతో వరదలు ముంచెత్తే అవకాశం ఉండడంతో ఈ ఎనిమిది జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు.

# పాలిచ్చే ఆవులను కరిచిన పిచ్చికుక్క.. ఆవు పాలను ఊరి జనానికి అమ్మిన యజమాని.. కట్‌చేస్తే 2 నెలల తర్వాత



కేరళ లోని ఛత్తీస్‌గఢ్‌లోని గోండహూర్‌లో షాకింగ్ ఘటన వెలుగు చూసింది. స్థానికంగా ఓ గ్రామంలో ఓ పిచ్చి కుక్క పాలిచ్చే రెండు ఆవులను కరిచింది. ఇది జరిగిన సుమారు రెండు నెలల తర్వాత ఈ రెండు ఆవులు రేబిస్ బారిన పడి మృతి చెందాయి. ఈ విషయం తెలియని ఆవుల యజమాని.. పాలను గ్రామంలోని స్థానికులకు విక్రయించాడు. అయితే తాజాగా అవులు మృత్యువాత పడటంతో గ్రామస్థుల్లో ఆందోళన నెలకొంది. దీంతో వైద్యారోగ్య శాఖ బృందం గ్రామంలో శిబిరం ఏర్పాటు చేసి.. ఆవులను పాలను వినియోగించిన గ్రామస్తులందరికీ రేబిస్ ఇంజక్షన్లు వేశారు. అయితే ఆవులను పిచ్చికుక్కలు కరిచిన విషయం పశువుల యజమానికి ముందే తెలుసునని, అందుకే రహస్యంగా ఆసుపత్రికి వెళ్లి రేబిస్ వ్యాక్సిన్ వేసుకున్నట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనతో గ్రామంలో భయానక వాతావరణం నెలకొంది. రేబిస్ వచ్చే ప్రమాదం ఉందని ఆనోటా.. ఈనోటా పడటంతో ఆవు పాలు తాగడం, స్వీట్లు తినడం గ్రామంలో నిషేధించారు.రేబిస్ వ్యాపిస్తుందన్న భయం గ్రామస్తుల్లో నెలకొనడంతో ఈ విషయం కాస్తా టాక్ఆఫ్ ది టౌన్‌గా మారింది. అయితే దీని వల్ల ఎలాంటి ప్రమాదం లేదని ఆరోగ్య శాఖ అధికారులు చెబుతున్నారు. ముందు జాగ్రత్త చర్యగా గ్రామస్థులందరికీ రేబిస్ వ్యాక్సిన్లు వేసినట్లు తెలిపారు. ఈ ఘటన ఛత్తీస్‌గఢ్‌లోని పంఖజూర్‌లోని వివేకానంద గ్రామ పంచాయతీకి చెందిన పివి-4 గ్రామంలో చోటు చేసుకుంది.ఈ గ్రామంలో పాల డెయిరీ పనులు పెద్ద ఎత్తున జరుగుతుంటాయి. ఈ గ్రామంలోని వారు ఎక్కువగా పశువులను పెంచుతుంటారు. ఇళ్లలో పాలు పిండి అమ్ముతుంటారు. ఇదే గ్రామానికి చెందిన ఓ పాడి రైతుకు రెండు పాలిచ్చే ఆవులు ఉన్నాయి. రెండు నెలల క్రితం ఈ ఆవులను గ్రామంలో ఓ పిచ్చి కుక్క కరిచింది. ఈ ఘటన తర్వాత కూడా సదరు రైతు ఆవుల పాలను యథావిధిగా విక్రయించడం ప్రారంభించారు. అయితే రెండు నెలలకే రెండు ఆవులకు రేబిస్ వ్యాధి సోకి చనిపోయాయి. రైతు మాత్రం సైలెంగ్‌గా ఆసుపత్రికి వెళ్లి ఎవరికీ చెప్పకుండా రేబిస్ ఇంజెక్షన్ వేయించుకున్నాడు.పిచ్చి కుక్క కాటుకు గురై చనిపోయిన ఆవుల పాలను రైతు అదే గ్రామంలోని మూడు బెంగాలీ కుటుంబాలకు విక్రయించారు. ఇటీవల వారి ఇళ్లల్లో సత్యనారాయణ కథ కార్యక్రమం జరగడంతో.. పాలతో ప్రసాదం తయారు చేశారు. ఆవు పాలతో స్వీట్లు తయారు చేసి గ్రామమంతా పంపిణీ చేశారు. దీంతో ఆ ప్రసాదాన్ని ఊరి జనమంతా తిన్నారు. ఆ తర్వాత ఆవులు చనిపోయాయనే వార్త దావానంలా గ్రామం అంతా పొక్కడంతో స్థానికుల్లో ఆందోళన నెలకొంది. ఈ విషయం కాస్తా ఆరోగ్య శాఖకు చేరడంతో.. అధికారులు ఆ గ్రామంలో హడావుడిగా క్యాంపు ఏర్పాటు చేసి, గ్రామస్తులందరికీ రేబిస్ వ్యాక్సినలు వేశారు.

# నూతన చట్టాల అమలు తీరుపై ఎస్పీ రివ్యు మీటింగ్..

◆ కొత్త చట్టాలైన బిఎన్ ఎస్, బీ ఎన్ ఎస్ ఎస్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలి: జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఐ.పి యస్






**సంగారెడ్డి ఆగష్టు 2:(డైలీ రిపోర్ట్) :** నూతన చట్టాల అమలు తీరుపై ఎస్పీ రివ్యు మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ నందు జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. గత నెల జూలై ఒకటవ తేది నుండి దేశ వ్యాప్తంగా అమలులోకి వచ్చిన నూతన చట్టాల అమలులో సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖ సమర్ధవంతంగా నూతన చట్టాలను అమలు పరచడం జరుగుతుందని అన్నారు. అధికారులు నూతన చట్టాలకు అనుగుణంగా నడుచుకోవాలని, నూతన చట్టాలపై పూర్తి అవగాహన ఉన్నప్పుడే సమర్ధవంతంగా విధులు నిర్వహించగలమని అందుకు ప్రతి ఒక్క అధికారి, సిబ్బంది విధిగా నూతన చట్టాలను తెలుసుకొని వుండాలని సూచించారు. ఆన్లైన్ లో వచ్చిన ఫిర్యాదును సైతం స్వీకరించి, ముందస్తు విచారణ చేయాలని సూచించారు. అవసరమైన కేసులలో సంబంధిత అధికారుల ఉత్తర్వులు పొంది ప్రాథమిక విచారణ చేయవచ్చు అన్నారు. ఇద్దరు, ముగ్గురు వ్యక్తులు కలిసి నేరాలకు పాల్పడితే ఆర్గనైజ్డ్ క్రైమ్ గా పరిగణించి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి కేసులో నేరస్థల ఫోటోలు, వీడియో రికార్డు చేయాలని, గ్రేవ్ కేసులలో అరెస్ట్ చేసిన నేరస్తులకు హ్యాండ్ కాఫ్స్ వేయాలని సూచించారు. ఇకనుండి నూతన చట్టాల ప్రకారం సమన్స్, వారెంట్స్ ఆన్లైన్ (సోషల్ మీడియా) ద్వారా అందజేయవచ్చు అన్నారు. కొత్త చట్టాల అమలులో మంచి పనితీరు కనబరిచిన అధికారులు రివార్డులు ప్రకటించడం జరుగుతుందని ఎస్పీ అన్నారు.

# ఎం డి ఆర్ ఫౌండేషన్ చొరవ అభినందనీయం

- మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన పటాన్ చెరు డీఎస్పీ రవీందర్ రెడ్డి మరియు జైపాల్ ముదిరాజ్.
- పెద్ద సంఖ్యలో వచ్చి ఆరోగ్య పరీక్షలు చేయించుకున్న స్థానికులు.










**సంగారెడ్డి ఆగష్టు 2(డైలీ రిపోర్ట్) :** బిగ్ టీవీ, మెడికవర్ హాస్పిటల్, (ఎం డి ఆర్)ఫౌండేషన్ సంయుక్తంగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని పటాన్ చెరు డీఎస్పీ రవీందర్ రెడ్డి అన్నారు. జేపీ లయన్స్ క్లబ్ ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన ఈ శిబిరాన్ని లయన్స్ క్లబ్ (ఏం జే యాఫ్) మాదిరి జైపాల్, (ఎం డి ఆర్)ఫౌండేషన్ కో- ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ లతో కలిసి ఆయన ప్రారంభించారు. పటాన్ చెరు పట్టణంలోని వివిధ కాలనీలు, బస్తీల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు వచ్చారు. ఆరోగ్యకర జీవితాన్ని గడిపేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వైద్య నిపుణులు వారికి సలహాలు, సూచనలు అందించారు. జీవన శైలిని మార్చుకోవడం, ఆరోగ్యకర ఆహార అలవాట్ల వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. ఈ సందర్భంగా వచ్చిన వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్యకర సమాజమే లక్ష్యంగా బిగ్ టీవీ, మెడికవర్ సంస్థలతో కలిసి (ఎం డి ఆర్)ఫౌండేషన్ ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసేందుకు ముందుకు రావడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ప్రకాష్ రావు , వెంకటేష్ , జనార్దన్ , మతీన్ , సాయి తేజ , మధు, లయన్స్ క్లబ్, మరియు (ఎం డి ఆర్) ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


# గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు నుండి యువతను కాపాడుదాం : డి.ఎస్.పి రఘుచందర్

**జగిత్యాల, ఆగష్టు2 (డైలీ రిపోర్ట్) :** బుగ్గారం మండలంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, ధర్మపురి సిఐ ఏ. రాం నరసింహారెడ్డి సారథ్యంలో,బుగ్గారం మండల ఎస్సై ఎం. శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో, శ్రీ గ్లోబల్ హై స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ నక్కరాజు సభాదక్షతన సామాజిక స్పృహ కార్యక్రమంలో వివిధ గవర్నమెంట్, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న ఆరు నుండి పదవ తరగతి వరకు విద్యార్థులను ఉద్దేశించి.యువత అసాంఘిక కార్యకలాపాలకు, గంజాయి మరియు డ్రగ్స్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని. డిఎస్పీ డి.రఘుచందర్ అన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో విద్యార్థిని- విద్యార్తులు మరియు యువతి- యువకులకు గంజాయి / డ్రగ్స్, మత్తు పదార్థాలు, ఫోక్సో చట్టాలపై అవగాహన కల్పిస్తూ మత్తు పదార్థాలు తీసుకుంటూ యువత పెడదారి పడుతున్న నేపథ్యంలో వారిలో మార్పు తేవాలని ఉద్దేశంతో సామాజిక అవగాహన కార్యక్రమం నిర్వహించి, సత్ప్రవర్తన కలిగిన భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు.యువత పైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని అని, గంజాయికి అలవాటుపడిన వారు ఆర్థికంగా, సామాజికంగా, కుటుంబం తోపాటు దేశానికి కూడా




నష్టాన్ని కలిగిస్తాయని చెప్పారు. గంజాయి తాగుతున్న వారి వివరాలు తెలియజేస్తే వివరాలు గోప్యంగా ఉంచడంతోపాటు ప్రభుత్వం 2 లక్షల నజరానా ఇవ్వడం జరుగుతుంది. గంజాయి మరియు డ్రగ్స్, మత్తు పదార్థాలకు అలవాటు పడినవారికి కౌన్సిలింగ్ ఇచ్చి సన్మార్గంలో నడిచే విదంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి సిఐ ఏ. రాం నరసింహారెడ్డి వివిధ మోటివేషన్ స్పీకర్స్, అడ్వకేట్స్ విద్యార్థి సంఘాల నాయకులు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు మొదలగువారు పాల్గొన్నారు.

# మహేశ్ బాబుతో రామ్ మల్టీస్టారర్?



ఉస్తాద్ రామ్ పోతినేని ఇటీవల కాలంలో బ్యాక్ టూ బ్యాక్ రెండు ఫ్లాప్స్ అందుకున్నారు. తెలుగు తమిళ భాషల్లో తెరకెక్కిన 'ది వారియర్'.. పాన్ ఇండియాని టార్గెట్ చేస్తూ రూపొందించిన 'స్కంద' సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో పెరఫార్మ్ చేయలేకపోయాయి. ఈ నేపథ్యంలో ఇప్పుడు 'డబుల్ ఇస్మార్ట్' మూవీతో ప్రేక్షకుల ముందుకు రావడానికి రెడీ అయ్యారు. అయితే ఈ సినిమా రిలీజ్ అవ్వకముందే ఎనర్జిటిక్ హీరో మరో ప్రాజెక్ట్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లుగా తెలుస్తోంది. మహేష్ బాబు.పి దర్శకత్వంలో రామ్ పోతినేని తన నెక్స్ట్ సినిమా చేయనున్నారు. గతేడాది 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' చిత్రంలో సూపర్ హిట్ అందుకున్న డైరెక్టర్ మహేష్.. ఇప్పుడు రామ్ తో వైవిధ్యమైన ఎమోషనల్ డ్రామా తెరకెక్కించనున్నారని టాక్ వినిపిస్తోంది. హ్యూమర్ టచ్ తో మంచి సందేశాన్ని కూడా ఇవ్వబోతున్నారని.. రామ్ ఇప్పటి వరకూ నటించని సరికొత్త కథాంశంతో ఈ సినిమా రూపొందనుందని అంటున్నారు. అంతేకాదు ఇందులో హీరోతో పాటుగా మరో కీలక పాత్ర కూడా ఉంటుందని వార్తలు వస్తున్నాయి. రామ్ – మహేశ్.పి సినిమాలో ఒక సీనియర్ స్టార్ హీరో ఫుల్ లెంగ్త్ రోల్‌లో కనిపించనున్నారని టాక్. అది కథలో చాలా ప్రాధాన్యత ఉన్న ముఖ్యమైన పాత్ర అని, ఒకరకంగా ఇదొక మల్టీస్టారర్ మూవీ అనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. రామ్ గతంలో విక్టరీ వెంకటేష్ తో కలిసి 'మసాలా' అనే మల్టీస్టారర్ చేసారు. ఇది బాక్సాఫీస్ వద్ద పెద్దగా ఆడలేదు. అయితే దశాబ్ద కాలం తర్వాత మళ్ళీ ఇప్పుడు మరో హీరోతో స్క్రీన్ షేర్ చేసుకుంటారనే మాట సినీ వర్గాల్లో వినిపిస్తోంది. ఆ సీనియర్ హీరో ఎవరనేది మేకర్స్ త్వరలోనే వెల్లడిస్తారేమో చూడాలి.

# విజ్జీ పాప హిందీ సినిమా.. అసలు ముచ్చట ఇదా!

పెళ్లి సందడితో టాలీవుడ్ లో అడుగు పెట్టి, ధమాకా సినిమాతో సూపర్ హిట్ ను దక్కించుకుని, భగవంత్ కేసరి సినిమాలో విజ్జీ పాపగా నటించి విమర్శకుల ప్రశంసలు దక్కించుకున్న ముద్దుగుమ్మ శ్రీలీల. ఈ అమ్మడు టాలీవుడ్ లో మోస్ట్ బిజీ హీరోయిన్ అనడంలో సందేహం లేదు. కొన్ని ఫ్లాప్స్ పడ్డా కూడా శ్రీలీల జోరు కంటిన్యూ అవుతోంది. కేవలం టాలీవుడ్ లోనే కాకుండా కోలీవుడ్ లో కూడా ఈ అమ్మడికి ఆఫర్లు వస్తున్నాయి. ఇక కన్నడంలో ఈమె సినిమాలు మొదటి నుంచి కూడా కొనసాగుతూనే ఉన్నాయి. ఇలాంటి సమయంలో బాలీవుడ్ నుంచి ఈ అమ్మడికి సినిమా ఆఫర్ వచ్చింది, దాన్ని ఈమె కాదన్నది అనే వార్తలు వచ్చాయి. బాలీవుడ్ యంగ్ హీరో వరుణ్ ధావన్ నటిస్తున్న ఒక కామెడీ ఎంటర్‌టైనర్ మూవీలో హీరోయిన్ పాత్ర కోసం శ్రీలీలను సంప్రదించారు అనే వార్తలు వచ్చాయి, అందుకు ఆమె తిరస్కరించింది అంటూ కూడా పుకార్లు షికార్లు చేశాయి. సౌత్ సినిమాలను నమ్ముకుని హిందీ సినిమా వద్దు అనుకోవడం ఏంటి అంటూ చాలా మంది విమర్శించారు. శ్రీలీల హిందీ సినిమా విషయమై అసలు విషయం క్లారిటీ వచ్చింది. వరుణ్ ధావన్ నటిస్తున్న సినిమాని నిర్మిస్తున్న రమేష్ మాట్లాడుతూ.. ఇప్పటి వరకు మా సినిమా కోసం ఏ ఒక్క హీరోయిన్ ను సంప్రదించలేదు అంటూ క్లారిటీ ఇచ్చాడు. వరుణ్ ధావన్ పై కీలక సన్నివేశాల చిత్రీకరణ తో మొదటి షెడ్యూల్ పూర్తి అయ్యింది. త్వరలో రెండో షెడ్యూల్ ప్రారంభిస్తాం. అప్పటి వరకు హీరోయిన్ విషయంలో ఒక స్పష్టత వచ్చే అవకాశాలు ఉన్నాయి. హీరోయిన్ ను ఎంపిక చేసిన వెంటనే మీడియా కి తెలియజేస్తాం. ఈలోపు ఎవరికి ఇష్టం వచ్చినట్లుగా వారు పుకార్లను పుట్టించవద్దు అంటూ ఆయన పేర్కొన్నాడు. శ్రీలీల ప్రస్తుతానికి తెలుగు మరియు తమిళ సినిమాలతో బిజీగానే ఉంది. హిందీ సినిమా ఆఫర్ వచ్చినా చేసే అవకాశాలు ఉన్నాయి. కనుక వరుణ్ మూవీ ని శ్రీలీల వద్దు అనుకోవడం అనేది పుకారే అని తేలిపోయింది



# ఐటమ్ పాటకు నోరా డిమాండ్ చుక్కల్లో



ముమైత్ ఖాన్ తర్వాత సుదీర్ఘ కాలం భారతీయ సినీపరిశ్రమలో హవా సాగిస్తున్న భామగా నోరా ఫతేహి గురించి చెప్పుకోవచ్చు. చాలా మంది డ్యాన్సర్లు సినీరంగంలోకి వస్తుంటారు.. ఒక వేవ్ లా వచ్చి వెళుతుంటారు. కానీ నోరా అలా కాదు. ప్రతి రోజూ వేవ్స్ క్రియేట్ చేస్తూ సినిమా, రియాలిటీ టీవీ రంగం రెండు చోట్లా హల్ చల్ చేస్తోంది. ఐటమ్ నంబర్ లో నర్తిస్తే అది ఆ సినిమాకి ప్రధాన ఆకర్షణగా మారుతుంది. నోరా ఫతేహి తన అసాధారణమైన కొరియోగ్రఫీ, స్టేజ్ ప్రెజెన్స్‌తో ప్రేక్షకులను కట్టిపడేస్తూ హిట్ డ్యాన్స్ నంబర్‌లకు పర్యాయపదంగా మారింది. ఈ క్రేజ్ కి తగ్గట్టే నోరా ఇప్పుడు ఐటం సాంగ్స్ కోసం పారితోషికం అమాంతం పెంచేసిందని తెలుస్తోంది. ఇటీవల నోరా ఒక్కో పాటకు దాదాపు రూ.2 కోట్లు వసూలు చేస్తోందని సమాచారం. గతంలో లక్షల్లో మాత్రమే పారితోషికం అందుకున్న ఈ బ్యూటీ ఇప్పుడు రెండు కోట్లకు ఎగబాకింది. డిమాండ్ సప్లయ్ సూత్రం ఆధారంగానే ఈ పెరుగుదల అని కూడా పరిశ్రమ వర్గాలు భావించాల్సి ఉంటుంది. నోరా ఇప్పటికే బాలీవుడ్ లో తనదైన ముద్ర వేసింది. సౌత్ లో అద్భుత నర్తకిగా యువతరం హృదయాల్లో నిలిచి ఉంది. నోరా ఫతేహి కెరీర్ పరిణామం ఆసక్తికరం. ప్రారంభంలో దిల్ బర్ .. సాకి సాకి వంటి పాటలలో అద్భుత నృత్యంతో అసాధారణ గుర్తింపు పొందింది. అప్పటికి నోరా పారితోషికం కేవలం లక్షల్లో ఉంది. ఆ రెండు పాటలతో ప్రపంచవ్యాప్తంగా నోరా క్రేజ్ పెరిగింది. అభిమానుల సంఖ్య అసాధారణంగా పెరిగింది. సోషల్ మీడియాల్లోను తనకు ఫాలోయింగ్ రెట్టింపైంది. అదే క్రమంలో తన డ్యాన్స్ స్కిల్స్ ప్రశంసలు అందుకోవడంతో నోరా ఫీజులను వ్యూహాత్మకంగా పెంచేసింది. పరిశ్రమలో అత్యుత్తమ స్థానానికి ఎదిగింది.

ఐటెం సాంగ్స్‌కి ఫీజులు పెంచే ఈ ట్రెండ్ నోరా ఫతేహి ప్రారంభించలేదు. తన కంటే ముందు చాలా మంది ఐటమ్ క్వీన్స్ ఉన్నారు. ఇంతకుముందు సన్నీ లియోన్ కూడా నోరా రేంజులో ఇంత పెద్ద అదే మొత్తాన్ని వసూలు చేసింది. సమంతా రూత్ ప్రభు పుష్పలోని ఊ అంటావా పాటకు రూ. 5 కోట్లు అందుకున్నారని కథనాలొచ్చాయి.

నయనతార సైతం తమిళంలో ప్రత్యేక గీతంలో నర్తించినందుకు కోట్లాది రూపాయల పారితోషికం అందుకుంది. మిల్కీ వైట్ బ్యూటీ తమన్నా సరిలేరు నీకెవ్వరు సహా పలు చిత్రాల్లో ఐటమ్ నంబర్లు చేసినందుకు 80లక్షల నుంచి కోటిన్నర అందుకుందని కథనాలొచ్చాయి. ఐటమ్ పాటలు బాక్సాఫీస్ హిట్ మంత్రంగా మారడంతో ఈ భామలందరికీ అది కలిసొస్తోందని చెప్పాలి. మార్కెటింగ్ వ్యూహంలో ఐటెం సాంగ్ అంతర్భాగంగా మారడంతో నోరా ఫతేహి సహా ఇతర భామలకు అది మంచి అవకాశంగా మారింది. భామల రేంజును ఐటమ్ పాటలు పెంచుతున్నాయే కానీ తగ్గించడం లేదు. నోరా ఫతేహి నుంచి ఏదైనా సింగిల్ ఆల్బమ్ లేదా డ్యాన్స్ నంబర్ వస్తోంది అంటే అందరిలో ఒకటే ఉత్సుకత. ఇప్పుడు సౌత్ నార్త్ లో ఐటం నంబర్లలో నర్తించేందుకు నోరా సిద్ధంగా ఉంది. అయితే దక్షిణాదిన ఏ సినిమాలో అవకాశం అందుకోనుందో వేచి చూడాలి.